నమస్తే తెలంగాణ

# మహిళల ఆరోగ్య రక్షణకు భారత్‌తో కలిసి పనిచేస్తాం

## బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ ఓవెన్

బంజారాహిల్స్, జనవరి 30: మహిళల ఆరోగ్య రక్షణ కోసం చేపట్టాల్సిన పరిశోధనలు, చికిత్సా విధానాలపై పరస్పరం సహకరించుకునేందుకు భారత్ - యూకే దేశాలు కలిసి పనిచేస్తాయని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ ఓవెన్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఫెర్నాండెజ్ స్టార్క్ హోమ్‌లో ఫెర్నాండెజ్ రీసెర్చ్ ఫౌండేషన్ - లివర్ పూల్ యూనివర్సిటీ పరిశోధనా భాగస్వామ్య సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సదస్సును ప్రారంభించిన గ్యారెత్ ఓవెన్ మాట్లాడుతూ, యూకే - భారత్ మధ్యన విద్య, ఆరోగ్య, సంరక్షణ సహకారాల్లో ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. పరిశోధనా ఆధారిత విధానాలను పరస్పరం తెలుసుకోవడం ద్వారా తల్లులు, నవజాత శిశువుల సంరక్షణను మెరుగుపర్చాలన్న ఉమ్మడి లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. కార్యక్రమంలో లివర్ పూల్ యూనివర్సిటీలో మహిళా ఆరోగ్య విభాగం ఇండియా లీడ్ ప్రొ. షకీలా తంగరతిన, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డా. ఎవిటా ఫెర్నాండెజ్, యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ జెలాలెం బిర్హా, తెలంగాణ ప్రభుత్వ ప్రసూతి శిశు ఆరోగ్యం ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.



పరిశోధనా భాగస్వామ్య సదస్సు ప్రారంభంలో పాల్గొన్న బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ ఓవెన్ తదితరులు